


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

ఆదివారం 5 అక్టోబర్ 2025 5 పేజీలు










# స్థానిక ఎన్నికలపై
# అంతా అయోమయం !



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా నిర్వహించే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ప్రజల్లో ఇంకా సందిగ్ధం నెలకొంది. ఇదిగో తోక.... అదిగో పులి అన్న మాదిరిగా స్థానిక ఎన్నికల తంతు కొనసాగు...తుంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలు ఈసారి మాత్రం ఐదు సంవత్సరాలు దాటిపోయి 20 నెలలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పరిపాలన ఆగిపోయింది. గతంలో 2019 - 2024 మధ్య సర్పంచుల పదవీ కాలంలో 2019-20 మధ్య సమయం ఎన్నికల కోడ్‌తో... 2020-23 మధ్య కాలం 3 సంవత్సరాలు కరోనాతో పరిపాలన కొనసాగలేదు. దీనికి తోడు 2024 లో సార్వత్రిక ఎన్నికలు రావడంతో గత పాలకవర్గంలో పరిపాలన సక్రమంగా జరుగలేదు. పాలకవర్గం ముగిసిన వెంటనే స్థానిక పోరు ఉంటుందని ఆశావాహులు ఎదురు చూసి...చూసి కళ్ళు కాయలు కాసాయని చెప్పవచ్చు. ప్రతి రోజు నేడే, రేపే ఎన్నికలు అంటూ 20 నెలల కాలం గడిచిపోయింది. 2లో

- అర్థం కాక ఇబ్బందులు పడుతున్న అభ్యర్థులు
- 20 నెలలుగా ఇదే తంతు
- బిసి రిజర్వేషన్‌పై జి.ఓ.నా ?... ఆర్డినెన్స్?
- ఎంపీ ఈటల స్టేట్మెంట్‌తో మరింత అనుమానాలు

### ఎన్నికల విధుల పట్ల
## పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

(వివరాలు 2లో)





## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం గొట్టిముక్కలకామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం గొట్టి ముక్కుల గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గ్రామపంచాయతీ, MPTC/ZPTC,సర్పంచ్ ఎన్నిక గ్రామల కోసం ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడమైనది.పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యముతో పాటు పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని ర్యాంపును ఏర్పాటు చేయలని మండల అభివృద్ధి అధికారిని అదేశించారు. అనంతరం ఆర్ అండ్ బి రోడ్డు డ్యామేజ్ అయ్యింది..అట్టి పనులు సత్వరమే చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలపై అంతా అయోమయం!

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



**- ఇక స్థానిక పోరుపై సందిగ్ధం:-**

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై త్వరలో నోటిఫికేషన్ జారీపై ఇంకా సందిగ్ధం నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, గవర్నర్ కి ఆర్డినెన్స్ పంపింది. ఇది అక్కడే పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ పై ప్రత్యేక జీఓ తీశారు. దీంతో ఎన్నికల నగారా మోగింది. కోడ్ వచ్చింది. బీసీలకు 42% జీవో చెల్లిందని, సుప్రీంకోర్టులో 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వవద్దని తీర్పు ఉందని గుర్తు చేస్తూ, హైకోర్టులో రెడ్డి జాగృతి సంఘం నాయకుడు రిట్ వేశారు. ఈ కేసును ఈ నెల 8వ తేదీకి వాయిదా వేశారు. ఇక ఎన్నికలు తప్పవని రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 9వ తేదీ నుంచి ఎన్నికల నామినేషన్లకు ఆహ్వానించారు. సుప్రీం కోర్టులో ఒక తీర్పు ఉండగా, హైకోర్టులో మరో తీర్పు ఉండగా ఈనెల 8వ తేదీ స్థానిక పోరుపై ఒక క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో పక్క ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేల్చి చెప్పింది.

**- రిజర్వేషన్లు మారితే ఎలా:-**

ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన జీవో ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసింది. దీంతో అన్ని గ్రామాలలో రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చాయని నిలబడే అభ్యర్థులు సంతోషంలో ఉన్నారు. ఓట్లు ఎలా వస్తాయి! ఎన్ని పడుతాయి! ఏ సామాజిక వర్గం మనకు మద్దతు ! అనే అంశాలు బేరాజు వేసుకుంటున్నారు. అప్పుడే ఆశావహుల దగ్గరకు పలువురు యువకులు , గ్రామస్తులు వచ్చి నీవే సర్పంచ్ సాబ్, ఎంపీటీసీ సాబ్ అంటూ ఉత్సాహపరుస్తూ, దావతులు అడుగుతున్నారు. మరో పక్క బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇచిన ప్రకటనతో అంత అయోమ యానికి గురి అవుతున్నారు. లీగల్‌గా చెల్లు బాటు కానీ ఎన్నికలతో జాగ్రత్త గా ఉండండి, దావత్ లు ఇవ్వకండి. రాజ్యాంగ బద్దంగా లేని జీ. వో లతో నష్టపోకండనీ హెచ్చరించారు. మహారాష్ట్రలో ఎన్నికలు అయిన తర్వాత సుప్రీంకోర్టు ఎన్నికలు రద్దు చేసిన విషయం గుర్తు చేశారు. దీంతో ఆశావాహుల్లో మరో మారు ఆందోళన మొదలైంది. మళ్లీ రిజర్వేషన్లు మారిపోతే వచ్చే పరిస్థితి ఏమిటని? పునరాలో చనలో అభ్యర్థులు పడ్డారు. అక్టోబర్ 8వ తేదీ వరకు ఆచితూచి అడుగులు వేయాలని నిర్ణయించారు.

# ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## - రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:



ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించా లని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, ఏజెంట్ల నియామకం, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లచే అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ప్రాదేశిక నియోజకవర్గ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించ బడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపిం చాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడ తాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచిం చకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శ కాలకు అను గుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని అన్నారు. శిక్షణ అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, డీ.ఈ.ఓ అశోక్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పునాది దశ వరకు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను కలిసి, వారికి మొదటి విడత బిల్లు మంజూరు అయ్యిందా అని ఆరా తీశారు. ఇంకనూ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్దిదారులతో భేటీ అయ్యి, పనులు ఎందుకు ప్రారంభించ లేదని కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చద రపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు మించకుం డా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పిం చాలని, ప్రభుత్వం తరపున అందిస్తున్న తోడ్పాటు గురించి తెలియజేస్తూ, వారు నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన సహకారం అందించాలని అన్నా రు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి తనిఖీలు జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నా రు. అలసత్వానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**- అభయహస్తం కాలనీ సందర్శన..**

కాగా, దుబ్బ ప్రాంతంలోని అభయహస్తం కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. ప్రభుత్వ అసైన్డ్ భూమిని పరిశీలించిన కలెక్టర్, జాయింట్ సర్వే జరిపి హద్దులను నిర్ధారించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి రమేష్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాజపా జెడ్పిటిసికి తీవ్ర పోటీ

**- రేసులో త్రిబుల్ ఎస్... - త్రిబుల్ ఎస్ లో ఎస్ ఎవరికో ?..**

**సూర్య- నవీపేట్**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతూ గెలుపే ఏజెండాగా కమలం పార్టీ పక్క వ్యూహంతో ముందుకెళ్లేందుకు దృష్టి కేంద్రీకరించింది. మండలంలో మొదటి సారి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకొని తమ ఖాతాలో వేసుకోవడానికి భారతీయ జనతా పార్టీ ప్రణాళిక రచిస్తున్నది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి స్థానాన్ని చేజార్చుకోకూడదని భావిస్తుంది. అందులో భాగంగా సమర్థుడైన అభ్యర్థి కోసం గణాంకాలను లెక్కిస్తుంది. విధేయులుగా ఉంటూ పార్టీ కోసం కష్టపడేవారు. ప్రజాబలం కలిగిన వ్యక్తులను పరిశీలిస్తుంది. పార్టీ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు రచ్చ సుదర్శన్, జిల్లా ఐటీ సెల్ ఇన్చార్జి పిల్లి శ్రీకాంత్ పేర్లను జిల్లా అగ్రనాయకత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ త్రిబుల్ ఎస్ లో ఒకరికి జెడ్పిటిసి అభ్యర్థి టికెట్టు వరించనుంది. ఈ రేసులో ఏ ఒక్కరు వెనక్కి తగ్గడం లేదు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

**ద్యాగ సరిన్...**

నాళేశ్వర్ గ్రామానికి చెందిన సరిన్ పేరు జెడ్పిటిసి అభ్యర్థి రేసులో ప్రముఖంగా వినిపిస్తుంది. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా రెండవసారి కొనసాగుతు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్నారు. కమలం దళపతిగా ఉండడంతో సుదీర్ఘ అనుభవం ఉంది. అధిక ఓట్లు కలిగిన సామాజిక వర్గానికి చెంది, మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా కొనసాగిన అనుభవం ఉందని భావిస్తున్న అధిష్టానం ఇతని ద్వారా జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవచ్చని ఆలోచిస్తుంది.

**రచ్చ సుదర్శన్...**

జన్నేపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఇతను కూడా అధిక ఓట్లు కలిగిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా విధులు నిర్వహించిన రాజకీయ సుదీర్ఘ అనుభవం ఉంది. ప్రస్తుతం ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్నారు. వయసు రిత్యా బరిలో ఉన్న మిగతా ఇద్దరు కంటే పెద్దవాడు కావడంతో మళ్లీ తనకు అవకాశం రాదు కాబట్టి నాకే జెడ్పిటిసి టికెట్ కేటాయించాలని పట్టుదలగా ఉండడంతో ఇతని ద్వారా జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవచ్చని అధిష్టానం ఆలోచిస్తుంది.

**పిల్లి శ్రీకాంత్...**

మండల కేంద్రానికి చెందిన వ్యక్తి కావడంతో శ్రీకాంత్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆర్ఎస్ఎస్ మద్దతు కలిగి అంచలంచలుగా ఎదుగుతూ ఆర్గనైజేషన్, విద్యార్థి పరిషత్, ఏబీవీపీ లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కలిగి న్యాయవాది వృత్తిలో ఉంటూ ప్రస్తుతం జిల్లా ఐటీ సెల్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. మండల కేంద్రానికి చెందిన వ్యక్తిగా జెడ్పిటిసి టికెట్ రేస్ లో ఉండడంతో అధిష్టానం పరిశీలిస్తుంది. భారతీయ జనతా పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా ఈ ముగ్గురిలో ఎవరిని బరిలో నిలిపితే లాభం చేకూరుతుంది అనే విషయాన్ని పార్టీ అధిష్టానం సుదీర్ఘంగా పరిశీలిస్తుంది. ఈ తీవ్ర ఉత్కంఠలో ఎవరి వైపు మొగ్గు చూపుతుందనే అంశంపై కాషాయ శ్రేణులలో జోరుగా చర్చ నడుస్తోంది. త్రిబుల్ ఎస్ లో ఎస్ ఎవరికో తెలియాలంటే ప్రకటించే వరకు ఆగాల్సిందే.

## బ్రిడ్జి పనులు ఆలస్యంపై అధికారులు,కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే అగ్రహం

**సూర్య,లింగంపేట్**



లింగంపల్లి ఖుర్దు డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జి పనులు ఆలస్యంపై ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు బ్రిడ్జి పనులను మండల నాయకులు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.డైవర్షన్ రోడ్ పనులలో జరుగుతున్న ఆలస్యం పై అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షాలు,వరదలకు లింగంపల్లి ఖుర్దు బ్రిడ్జి కూలిపోవడంతో బ్రిడ్జి పునర్నిర్మాణం డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జి పనులకు కోటి రూపాయల నిధులు మంజూరు చేసానాన్నారు.బ్రిడ్జి పనుల్లో వేగం పెంచి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయ కులు గోకుల్ సాయిరాం,నగేష్,భాస్కర్ గౌడ్,వాహబ్,గుండ బాలకిషన్, ప్రసాద్ గౌడ్, సుప్పాల రాజు,అర్షద్,ఆర్ అండ్ బి ఏఈ ఐశ్వర్య, కార్యకర్తలు ఉన్నారు.

## దుర్గా దేవికీ ఘనంగా నిమజ్జన శోభాయాత్ర

**సూర్య ఇందూర్**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించడం జరిగింది అమ్మవారికి ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నేడు ఆధ్యాత్మిక శోభ సంతరించేలా భక్తులు నడుమ దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర పుర వీధుల్ల గుండా బాసర వరకు శోభాయాత్ర నిర్వహించి అనంతరం బాసర నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు కార్యదర్శి వాలా బాలకిషన్ అలాగే కోశాధికారి జయదేవ్ వ్యాస్,ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, మరియు చందా జగన్ మోహన్, దర్శనం రాజు, జంగం రాజు,తాటి సందిప్,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది తమ విధుల పట్ల నిక్కచ్చిగా ఉండాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా లేదా ఎలాంటి సమాచారం తెలిసిన తమ పైస్థాయి అధికారులకు హుటాహుటిన తెలియ జేయాలని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. బందోబస్తులో అన్ని రకాల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలందరూ సంబం ధిత పోలీసు అధికారులకు ట్రాఫిక్ సిబ్బందికి సహకరించా లని అన్నారు. అనంతరం సార్వజనిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గల దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ తదితరులు ఉన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య

**సూర్య- నవీపేట్**



అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుందని శని వారం ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో గల తడగాం లో నివాసముంటున్న సిరిసాగర రాజయ్య (39) గత కొంతకాలంగా చేసిన అప్పులు తీర్చలేక మదనపడుతూ శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరూ నిద్రపోయాక సుమారు 2. గంటల సమయంలో తన లుంగీ తో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ పాల కేంద్రం... విజయ డైరీ ఎప్పుడైనా కూలవచ్చు?

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని రైల్వే గేట్ రాజంపేటలో ,హైదరాబాద్ రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి ప్రభు త్వ పాల కేంద్రం విజయ డైరీ శిథిలావస్థకు చేరుకు న్నది, ప్రమాదం అంచునా ఉన్న ఈ భవనం ఎప్పుడు ఏం జరుగునో అని డైరీ అధికా రులు వాపోయారు.భారీ వర్షాల కారణంగా ఈ మధ్యనే భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరుకున్నదని సిబ్బంది తెలియ చేశారు, కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పాల ఉత్పత్తిదారులు కోరారు.

## కాళీ బిందెలతో... కాలనీవాసుల ధర్నా

**- సిరిసిల్ల బైపాస్ లో ట్రాఫిక్ జామ్**

**- దేవనపల్లి ఎస్సై రంజిత్ ధర్నాను విరమింపజేశారు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని 2వ వార్డ్ రామేశ్వర్ పల్లి బైపాస్ దగ్గర్లో డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో గత నెల రోజుల నుండి మంచినీరు రావడం లేదని కాలనీవాసులు సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ఖాళీ బిందెలతో ధర్నాకు దిగారు వెంటనే మున్సిపాలిటీ డిఈ,ఏఈ లు రావాలని మా తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ తో ధర్నాకు దిగారు. దీనితో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలో పెద్ద మొత్తంలో ట్రాఫిక్ జామ్ అయింది, ఈ సంఘటనను తెలుసుకొన్న దేవునిపల్లి ఎస్సై రంజిత్ ,తన సిబ్బందితో హుటాహుటిన ధర్నా ప్రాంతానికి చేరుకొని వారిని ఒప్పించి డి ఈ గారికి ఫోన్ చేసి రప్పించడం జరిగింది , డి హనుమంతరావు గారికి కాలనీవాసులు వినతిపత్రం ఇవ్వడంతో మంచినీటి సమస్యను వారం లోపల పరిష్కరిస్తానని ఉన్న బోరుబావికి మోటారు బిగించి మంచినీటిని రోజు అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో డబల్ బెడ్ రూమ్ నివాస ప్రజలు ధర్నా ను విరమించారు.

## పట్టణంలో ఘనంగా దుర్గామాతల నిమజ్జనం

**సూర్య కామారెడ్డి టౌన్**



దసరా నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతలను శరన్నవరాత్రులు కొనియారిన భక్తులు గత రెండు రోజుల నుండి దుర్గామాతల నిమజ్జనం కామారెడ్డి పట్టణంలో కొనసాగుతుంది దీనికి గాను పట్టణంలోని ప్రధాన కూడలిలో, ముఖ్యమైనచోట్ల పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, దుర్గామాత యొక్క మాలను దారుల సాములు భజనలతో ఆటపాటలతో పురవీధుల్లో పట్టణంలో అన్ని మండపాల కమిటీ సభ్యులు కలిసి టేక్ రియల్ పెద్ద చెరువులో దుర్గామాతల యొక్క నిమజ్జనం చేశారు. బందోబస్తు లో భాగంగా ఏఎస్పీ చైతన్య రెడ్డి సిఐ నరహరి ,ఎస్సై రంజిత్ , తదితరులు పోలీస్ సిబ్బంది బందోబస్తులో భాగంగా విధి నిర్వహణలో పాల్గొన్నారు, దుర్గామాతల శివయాత్రలో పట్టణ ప్రజలు ప్రముఖ నాయకులు సామి మాలదారులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పరామర్శించారు. సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రగాఢ సాను భూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు.రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట రూరల్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత శోభాయాత్ర

**సూర్య మాక్లూర్**



దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా గుంజీలి,వల్లాభపూర్ గ్రామాల లోఏర్పాటు చేసిన మండపాల్లో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గా మాత విగ్రహాలను శనివారం నిమాజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా వాహనాలకు అలంకరణ చేసి,అమ్మవారి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మలదారులు అమ్మవారి పాటలకు నృత్యాలు చేశారు.యువత,చిన్నారులు దాండియా,కోలాటం ఆడి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గోపు రంజిత్,బండి సంజీవ్,జింక అడేందర్, భోజేందర్,ముత్యం,సుమన్,నవీన్,ఒడ్డెన్న,తదితరులు పాల్గొన్నారు.

# తెరవే ఆధ్వర్యంలో జలవిలయం పుస్తకావిష్కరణ

**- తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్**




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల కామారెడ్డి జిల్లాను అతలాకుతలం చేసిన వర్ష బీభత్స రోదనను భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కవులు తమ కవిత్వంతో వివరించిన పుస్తకం "జలవిల యం" లో అనేక సూచనలు ఉన్నాయని తెలం గాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు .శనివారం కామారెడ్డి లోని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కామారెడ్డి వర్ష బీభత్సం కవిత్వం జలవిలయం పుస్తకాన్ని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ కామారెడ్డి లో మేఘ విస్ఫోటనం సృష్టించిన వరద తాకిడిలో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయ్యిందని వరద ఒకవైపు చుట్టుకుంటే ప్రజలు సర్వం కోల్పోయారని రైతుల పంటలన్నీ నష్టపోయాయని ఊహించని విధంగా ఈ విస్ఫోటనం జరిగినప్పటికీ కామారెడ్డి ప్రాంత ప్రజలకు తీరని శాపాన్ని మిగిలిచ్చిందని కామారెడ్డి లోని నాలాలు కబ్జాలకు గురి అయ్యాయని అందర్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం నీటిని సరి అయిన రీతిలో పంపించే వ్యవస్థ లేకపోవడం చెరువులు వాగులు కబ్జాలకు గురికావడం కామారెడ్డికి తీరని నష్టాన్ని కలిగించిందని ప్రజల బాధలను రైతుల బాధలను ఈ జలవిలయం పుస్తకంలో రికార్డ్ చేశామని పర్యావరణ సమస్యల పట్ల జనం జాగృతం కావలసిన అవసరం ఉన్నదని ఈ పుస్తకంలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కవితల రూపంలో సూచించామన్నారు. ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు రైతులకు ఈ పుస్తకాన్ని అంకితం చేసామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి పలు తీర్మానాలను ప్రకటించిందన్నారు 28 మంది కవులు రాసిన కవితలు వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయని సమాజానికి ఎప్పుడూ బాధ కలిగిన తెరవే అండగా నిలుస్తుందని అన్నారు. కరోనా సమ యంలో కరోనాపై కవితాస్త్రం పుస్తకాన్ని ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సైరన్ పుస్తకాన్ని గతంలో తెచ్చామని అదేవిధంగా కామారెడ్డి లో జలవిలయం సృష్టించిన బీభత్సం నష్టపోయిన ప్రజలకు అక్షరాలతో అండగా నిలిచామన్నారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి అధ్యక్షత వహించగా తెరవే ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్ ఎన్నిల ముచ్చట్లు సమన్వయకర్త గంగా ప్రసాద్ తెరవే జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్ నాగభూషణం రామచంద్రం సంగ గౌడ్ తిరుపతిరావు తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాల్తుమ్మెద లో భక్తి శ్రద్ధలతో ఘనంగా దర్గా ఉర్సు ఉత్సవాలు

**- కులమతాల కతీతంగా భారీగా తరలివచ్చిన భక్తులు.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని మాల్తుమ్మెద గేటు వద్ద గల సూఫీ షా మొహ్మద్ అబ్దుల్ వాహెద్ షత్తారీ ఉల్ ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రాత్రి భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగాయి. దర్గా పీఠాధిపతి సూఫీషా మొహ్మద్ అబ్దుల్ రహీం ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ దర్గా ఉత్సవాల జరిగాయి. ఈ ఉర్సు ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ దర్గా జానషీన్ మొహమ్మద్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వాని తులుగా హాజరై ఉర్సు ఉత్సవాలను నిర్వహించారు. ఖురాన్ పఠణంతో ఉర్సుఉత్సవాలు ప్రారంభించారు. మాల్తుమ్మెద గ్రామానికి చెందిన విఠల్ రెడ్డి, నర్సింహా రెడ్డి గార్ల ఇంటి నుంచి గంధం, చాదర్ లను బ్యాండ్ మేళాలతో గ్రామంలో ఊరేగింపుగా దర్గాకు తెచ్చి దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం రాత్రి ఖవ్వాలీ కార్యమం నిర్వహి ంచారు. కుల,మతాలకు అతీతంగా వివిధ మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ దర్గా పీఠాధిపతి మొహమ్మద్ శరీఫోద్దీన్ ఖాద్రీ, నీలం రెడ్డి, రవితేజ రెడ్డి , ధీరజ్ రెడ్డి, పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ బోర్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలి

**- విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్**

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిది**



రైతులు వ్యవసాయ బోర్లకు కెపాసిటర్లను అమర్చాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం కామారెడ్డి మండలంలోని టేక్రియాల్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ మాట్లా డుతూ రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ బోర్లకు కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని, ఎలాంటి విద్యుత్ మరమ్మత్తులకైనా సొంతంగా ప్రయత్నించకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి విద్యుత్ సంబంధిత సేవలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో టేక్రి యాల్ మాజీ కౌన్సిలర్ శంకర్ రావు, 30 మంది రైతులు పాల్గొన్నారు. అలాగే డివిజనల్ ఇంజనీర్ ఎం. నాగరాజు , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కిరణ్ చైతన్య పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద వాగులో గల్లంతైన మృతదేహం లభ్యం

**- మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బంది, ఎస్డి ఆర్ ఎఫ్ బృందం**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని పోచారం ప్రాజెక్టు దిగువ వాగులో పడి గల్లంతైన వ్యక్తి పచ్చంటి శేఖర్ మృతదేహం లభమైనట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన పచ్చంటి శేఖర్ (32) అనే వ్యక్తి గురువారం తన ఏడు సంవత్సరాల కుమారుడు అనిల్తో కలిసి పోచారం ప్రాజెక్టు దిగువ గల వాగులో చేపలు పట్టుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. దీంతో ఎస్సై భార్గవ్ గౌడ్, అగ్నిమాపక సిబ్బంది, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో గాలింపు చర్యలు చేపటగా ఆదివారం మృతదేహం లభ్యమైనట్లు ఆయన తెలిపారు. మృతుని భార్య పచ్చంటి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో మేక మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని జియో టవర్ ట్రాన్స్ఫర్ కు ఉన్న 11 కేవి వైర్లకు శనివారం గ్రామానికి చెందిన కోరే చిన్న కాశయ్యకు చెంది న మేక తగిలి మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మొన్న కురిసిన భారీ వర్షాలకు టవర్ చుట్టు ఉన్న గోడ కూలి పోవడంతో గడ్డి మేతకు వెళ్లిన మేక ట్రాన్స్ఫారం పైకి ఎక్కడంతో కరెం ట్ వైర్లు షాక్ తగిలి మృతి చెందిందన్నారు. సంఘటన స్థలానికి లైన్మెన్ వాహిద్,అసిస్టెంట్ లైన్మెన్ ఆదిరెడ్డి సందర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. మేక విలువ సుమారు12 వేల రూపాయలు ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## నాలుగు మండలాల మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ

**- డిపిఎం సుధాకర్, ఐ బి శ్రీనివాస్..!**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాల యంలో నాలుగు మండలాల, నాగిరెడ్డిపేట్, నిజాంసాగర్, లింగంపేట్, ఐకెపి మండల సమక్య సి సి, వివో ఏ, లకు లోకస్ ఫ్రై ట్రైనింగ్ సంబంధిం చిన శిక్షణ ఇచ్చారు,మహిళా సంఘాలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, అవగాహన కార్యక్రమంలో మండల సమాఖ్య అధికారులు మేరీ పైచన్ న్యూ టేక్ నాలెడ్జి ద్వారా చిన్న సంఘంల , గ్రామ సంఘాల సమాచారం ఎంట్రీ ఎలా చేయాలి అనే దానిపై. సర్ఫ్ డిపిఎం సుధాకర్ , ఐబి , డిపిఎం శ్రీనివాస్, హాజరై వారికి ట్రైనింగ్ ఇచ్చారు . ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి ఏపీఎం రామ్ నారాయణ్ గౌడ్ నాలుగు మండల ల సీసీ లు, వివో ఏ లు కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు సభను విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్**

**సూర్య,లింగంపేట్**



నేడు మాజీ మంత్రి హరీష్ రావు గాంధారి మండల కేంద్రానికి రానున్నా రని అయన పాల్గొనే సభను విజయవంతం చేయాలని లింగంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయన శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడారు గాంధారి మండలంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే హరీష్ రావు సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్త లు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాండ్ల నరసింహులు,గన్ను నాయక్, సాయిరాం, నరసింహులు,సాయిలు,బాలాగౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు నాగిరెడ్డిపేట మండలంలో హరీష్ రావు పర్యటన

**- నీట మునిగిన పంటలను పరిశీలించనున్న హరీశ్ రావు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



భారీ వర్షాల కారణంగా, మంజీర ప్రవాహంతో నీట మునిగిన పంటలను బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు పరిశీలించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్ర ంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 5 వేల ఎకరా లకు పైగా పంటలు నిటమునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని తెలిపారు. నష్టపోయిన పంటలను హరీష్ రావు పరిశీలించినట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లాకు సీఎం వచ్చి వెళ్లినా రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని, రైతులు తీవ్రంగా నష్ట పోయినా ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ముందుగా మండలంలోని పోచారం ప్రాజెక్టును సందర్శించిన అనంతరం హరీష్ రావు మండలంలో నష్టపోయి న పంటలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లాడి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, మురళి, రాజిరెడ్డి, దుర్గా రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాతల నిమజ్జనం

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిథి**



దసరా నవరాత్రుల్లో భాగంగా దుర్గామా తలను శరన్నవరాత్రులు కొనియారిన భక్తులు గత రెండు రోజుల నుండి దుర్గామాతల నిమజ్జనం కార్యక్రమా లను భక్తులు జిల్లాలో నిర్వహిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రం తో పాటు దేవుని పల్లి, రామేశ్వర పల్లి, తదితర గ్రామాల్లో దుర్గ మాత నిమజ్జన శోభాయాత్ర నిర్వహించిన అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు కుంటల్లో అమ్మవారిని నిమజ్జనం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో, ముఖ్యమైనచోట్ల పోలీసు లు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, దుర్గామాత మాల దారుల సాములు భజనలతో, ఆటపాటలతో పట్టణంలో అన్ని మండపాల కమిటీ సభ్యులు వీధులలో భజనలు చేస్తూ అమ్మవారిని అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో దుర్గామాతలను నిమజ్జనం చేశారు. బందోబస్తు లో భాగంగా ఏఎస్పీ చైతన్య రెడ్డి, సిఐ నరహరి ,ఎస్సై రంజిత్ , తదితరులు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. దుర్గామాతలను పట్టణ ప్రజలు, ప్రముఖ నాయకులు, సామి మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లాలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా దుర్గామాత శోభయాత్ర

**సూర్య- నవీపేట్**

మండలంలోని జన్నేపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాత విగ్రహాన్ని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేసి నవరాత్రుల అనంతరం గ్రామంలో గల ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్రలో భవాని మాలదారులతో పాటు మహిళలు మంగళ హారతులతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.